
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way



తల్లి ప్రోత్సాహంతో..
## ముందడుగు..

- ఎంబీబీఎస్ సీటు సాధించిన జనగామ ఆడబిడ్డ..

2

సంపుటి : 02 | సంచిక : 133 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 21 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4

## విద్యాశాఖ అభివృద్ధిపై
# స్పెషల్ ఫోకస్

- విద్యా వ్యవస్థ అభివృద్ధికి పటిష్ట చర్యలు
- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేస్తాం..
- ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయిస్తాం..
- ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్




**జనగామ, మన చౌరాస్తా :** విద్యా వ్యవస్థ అభివృద్ధికి పటిష్ట చర్యలు చేపట్టినట్టు జనగామ ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ వివరించారు. శనివారం కలెక్టరేట్ లో విద్యా వ్యవస్థ పటిష్టత కొరకు తీసుకుంటున్న చర్యలను హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ల తో సమీక్షించారు. జిల్లా నుంచి విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ సంబంధిత శాఖ అధికారులు తో పాల్గొన్నారు. విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నివేదించారు. పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాల పంపిణీ, విద్యార్థులకు యూనిఫామ్ 2 జతలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. నిరంతరం మధ్యహన్న భోజన పథకం పర్యవేక్షించడమే గాక భోజనానికి వినియోగించే కూరగాయలు, గుడ్లు, పప్పు వంటి సామగ్రి నాణ్యతను పరిశీలిస్తున్నట్టు వివరించారు. లైబ్రరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, భవిత పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. అన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించామన్నారు. కిచెన్ షెడ్స్, కాంపౌండ్ వాల్ లను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్నామన్నారు. పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు పాఠశాలలను, అంగన్ వాడి కేంద్రాలను తప్పనిసరి గా తనిఖీ చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు భోజనం అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సివిల్ వర్క్స ను పర్యవేక్షిస్తున్నామని, కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా మాట్లాడుతూ...విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉంటేనే విద్యపై దృష్టి పెడతారని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ప్రతి రోజు అధికారులు పర్యవేక్షిస్తూ ఫొటోలు అప్ లోడ్ చేయాలన్నారు. 9, 10, ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ప్రతిరోజు పకడ్బందీగా అమలు పరచాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏ.ఎం.ఓ.శ్రీనివాస్, జిల్లా బాలికల పరిరక్షణ అధికారిణి గౌసియా బేగం, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడుల్లో ముందస్తు బతుకమ్మ

3






ప్రతిఒక్కరూ నిబద్ధతతో
## పనిచేయాలి

2

- వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్



కడియం శ్రీహరి
## ఓ మోసకారి..

4

- మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ



చేర్యాలలో ఫైర్ స్టేషన్
## ఏర్పాటు చేయాలి

2

- సీపీఎం ఆధ్వర్యంలో వినతి





## లింగాలఘణపూర్ పీఎస్‌ను పరిశీలించి డీసీపీ

లింగాలఘణపురం పోలీస్ట్ స్టేషన్ను శనివారం వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పరిశీలించారు. విధుల నిర్వహణలో జాగ్రత్తలు, ప్రజా సేవలో నిబద్ధతపై తగిన సూచనలు చేశారు. అలాగే స్టేషన్ రికార్డులు, క్రైమ్ ఫైళ్లను కూడా స్వయంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో మొక్కను నాటారు. అంతకు ముందు పోలీస్ సిబ్బందితో పరేడ్ స్వీకరించారు.

- మన చౌరాస్తా, లింగాలఘణపురం



## బ్యాటరీ స్ప్రేయర్స్ అందజేత

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దిన "సేవాపక్షం" సందర్భంగా కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామంలో 100 మంది షెడ్యూల్ కులాల రైతులకు ఉచితంగా బ్యాటరీ స్ప్రేయర్, మట్టి నమూనా టెస్ట్ కిట్లు త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన భారతీయ వరి పరిశోధనా సంస్థ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కొమురవెల్లి మండల అధ్యక్షురాలు బుర్గోజు స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ చేర్యాల మండలం కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారి నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ మాట్లాడుతూ.. తాలూకా, నియోజకవర్గ కేంద్రంగా మున్సిపాలిటీగా ఉండి చరిత్ర కలిగినటువంటి ప్రాంతమైన చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రజల అత్యవసర సేవలో భాగమైన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి సుమారు 40 కిలోమీటర్ల నుంచి అగ్నిమాపక వాహనం రావాలంటే గంట సమయం పడుతుందని, సరైన సమయానికి సంఘటన స్థలానికి చేరుకోలేక విలువైన ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ప్రజలు ఎంతో నష్టపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన చేర్యాల పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు రిక్కల మహిపాల్ రెడ్డి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.





## సజావుగా సాగుతున్న జాతీయ రహదారుల పనులు

**జనగామ, మన చౌరాస్తా :** కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాతీయ రహదారుల పనుల ప్రగతిపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో శనివారం సమీక్షించారు. జిల్లా నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బెన్ షాలోమ్ తో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని దుద్దేడ 365 బి జాతీయ రహదారి పనులు సాఫీగా కొనసాగుతున్నట్లు కలెక్టర్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కి వివరించారు. 51 శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ గోపిరామ్, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు పీపీగా సంధ్యారాణి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జెస్ కోర్టు పీపీగా జనగామ పట్టణానికి చెందిన నక్క సంధ్యారాణి నియమితులయ్యారు. హనుమకొండలోని ఆదర్శ లా కాలేజీలో ఎల్ఎల్బీ పూర్తి చేసి 2009 నుంచి న్యాయవాద వృత్తిలో ప్రాక్టీస్ చేస్తున్నారు. తన నియామకానికి సహకరించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డికి ఈ సందర్భంగా సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

బచ్చనపేట, మన చౌరాస్తా : బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన బందెల రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార గౌడ్. కార్యక్రమంలో కుల సంఘం పెద్దలు చెవుల నరసయ్య, జవాజి నర్సింలు, బందెల లక్ష్మిపతి, వంగపల్లి అశోక్, చెవుల కుమారస్వామి, జవ్వాజి ఆదినారాయణ, చెవుల ప్రశాంత్, గునుగంటి అశోక్, చెవుల నాగరాజు, చెవుల ప్రవీణ్, శంకరయ్య, చెవుల బాలకిషన్, వీరితో పాటు మాజీ ఎంపీటీసీ మల్ల సిద్ధిరాములు, బింగి భరత్, ఎంటె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లి ప్రోత్సాహంతో ఎంబీబీఎస్ సాధించిన కూతురు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్కు చెందిన చిరుద్యోగి కన్నారపు రజిత, నర్సయ్య దంపతుల పెద్ద కుమార్తె రిషిక ఎంబీబీఎస్ సీటు సాధించింది. శుక్రవారం జరిగిన మెడిసిన్ ఫస్ట్ రౌండ్ కౌన్సెలింగ్లో అరుంధతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీ దుండిగల్ లో ఎంబీబీఎస్ ఫస్టియర్ సీటు రిషికకు లభించింది. నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ లో ఆల్ ఇండియా 279030 ర్యాంక్, స్టేట్ లెవెల్ లో 7478 ర్యాంక్ సాధించిన రిషిక తండ్రి నర్సయ్య రైల్వేలో చిరుద్యోగిగా పనిచేస్తూ పదేళ్ల కింద అనారోగ్యంతో మరణింగా తల్లి రజిత కుటుంబ బాధ్యతను మోస్తూ రిషికతో పాటు చిన్నకూతురుని కష్టపడి, పట్టుదలతో చదివించారు. మేనమామ మేకల యాదగిరి ఇచ్చిన ప్రోత్సాహంతో మెడిసిన్లో రిషిక, ఇంజినీరింగ్ ఉన్నత విద్యలో ఆమె సోదరి అద్భుతంగా రాణిస్తున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన రిషిక, గౌరవ ప్రదమైన వైద్య వృత్తిలోకి ప్రవేశించిన తొలితరం కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. మెడిసిన్ సీటు సాధించిన రిషికను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు ఆమె చదువుకున్న పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు.







# ముందస్తు సంబురం

- స్కూళ్లలో ఘనంగా బతుకమ్మ వేడుకులు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో ముందస్తు బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలును స్కూల్ ప్రాంగణాల్లో పెట్టి ఉయ్యాల పాటలతో నృత్యాలు చేస్తూ వేడుకలు చేసుకున్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను ముందు తరాలకు తెలియ జెప్పేందుకే ఈ వేడుకలు నిర్వహించినట్టు ఆయా స్కూళ్ల యాజమాన్యాలు పేర్కొన్నాయి.

మన చౌరాస్తా, నెట్ వర్క్




















## వేముల సదానందంకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల జనగామ ఉత్తమ ఉపాద్యాయుల అవార్డును అక్షర సేవా పురస్కారాన్ని స్వీకరించిన ఉపాద్యాయుడు, కవి డాక్టర్ వేముల సదానందంను శనివారం జనగామ జ్యోతి నగర్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానించింది. ఐక్యవేదిక బాధ్యులు పలువురు మాట్లాడుతూ కళా, సాహితీ, విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ ఉత్తమ సేవాసుగుణం కలిగిన సదానందం అభినందనీయులని అన్నారు. సదానందం సేవాతత్పరతను నెల్లుట్ల పౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లుట్ల రవీందర్ రావు గుర్తించి అక్షర సేవా పురస్కారంతో సత్కరించడం హర్షదాయకమన్నారు. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థ కార్యక్రమాల్లో చక్కని గాత్రంతో అర్థవంతమైన వ్యాఖ్యానం చేయడంలో సదానందం దిట్ట అని కొనియాడారు. ఇలాంటి పురస్కారాలు మరిన్ని సాధించాలని కోరారు. కార్యక్రమంలో జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, చిలుమోజు సాయికిరణ్, రంగరాజు ప్రసాద్, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులు, పింఛనుదారుల ధర్నా

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు మరియు ఇతర పింఛనుదారులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా విహెచ్పీఎస్, ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో రంగు సంపత్, పెండ్యాల కుమారస్వామి, దాసరి రాజు వంటి నాయకులు పాల్గొన్నారు.



## కరాటే మాస్టర్ సాజిద్ సత్కారం

**చేర్యాల, మన చౌరాస్తా :** కరాటే బెల్టు టెస్ట్ టోర్నిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకునూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు, కరాటే మాస్టర్ డాక్టర్. మొహమ్మద్ సాజిద్ పాషాను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు. శనివారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శనిగరం వీరస్వామి అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో పేరెంట్స్, ఉపాధ్యాయ బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల చేర్యాలలోని రేణుక గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించి ఆకునూరు విద్యార్థులచే ప్రభంజనం సృష్టించిన పాషా కు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. వారు విద్యార్థులకు ప్రతిరోజు ఉదయము 6 గంటలకు విచ్చేసి ఆత్మరక్షణకై బాలబాలికలకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారిని తయారు చేస్తున్న సందర్భంలో గ్రామ ప్రజలు అందె అశోక్, సూర రాజు, సూర సంపత్, అందే నాని, కొమ్ము రవి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు టీవీ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాషాను అభినందించారు.






# కడియం ఓ మోసకారి..

- నీకు దమ్ముంటే రాజీనామా చేసి ప్రజల్లోకి రా..
- కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి
- బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ ఖాతాలో వేస్తుండు..!
- అలా చెప్పడానికి సిగ్గుండాలి
- కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఫైర్



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** 'నిన్న ఎలక్షన్ మేనిఫెస్టో లాగా కడియం శ్రీహరి దొంగ లెక్కలు రిలీజ్ చేశారు. రూ.800 కోట్ల అభివృద్ధి అన్నది కేవలం బోర్డులపైనే ఉంది. వాస్తవానికి కేవలం రూ.31 కోట్ల పనులు మాత్రమే ప్రారంభం అయ్యాయి. అందులో కూడా సగం పనులకు బిల్లులు రాలేదు. 100 పడకల ఆసుపత్రి, నీటి ఎత్తిపోతల పథకం ఇవన్నీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చినవే.. దానికి సాక్ష్యం కడియం శ్రీహరే.. అవి కూడా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల వచ్చాయి అని చెప్పడానికి సిగ్గు ఉండాలి..* అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నువ్వు ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నీకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో తట్టెడు మట్టి ఎందుకు తీయలేదు.. ఒక్క శిలాఫలకం ఎందుకు వేయలేదు..? అని రాజయ్య ప్రశ్నించారు. నీకు నియోజకవర్గం పేరుతో మంత్రి పదవులు కావాలి కానీ, ప్రజల అభివృద్ధి గురించి పట్టింపు లేదా..! ఉపముఖ్యమంత్రిగా ఉండి నియోజకవర్గంలో అడుగుపెట్టని నువ్వు ఆ పదవిలో ఎందుకు కుసున్నావ్.! నియోజకవర్గ అభివృద్ధి కోసమా.! లేక నీ అభివృద్ధి కోసమా కడియం... అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార మదంతో తనపైన, తన కార్యకర్తలపైన తప్పుడు ఆరోపణలు చేసేవాడిని ఎవ్వడినీ వదిలిపెట్ట.. అని రాజయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి రిలీజ్ చేసిన కాగితాన్ని రాజయ్య కాల్చేశారు. *నువ్వు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎక్కువ అభివృద్ధి జరిగిందా, నేను ఉన్నప్పుడు జరిగిందా అన్నది ఏ గ్రామానికైనా వెళ్లి ప్రజల ముందే నిరూపించుకుందాం* అంటూ రాజయ్య సవాలు విసిరారు. "కేసీఆర్ కృషితోనే దేవాదుల సహా 7 ప్రాజెక్టులు పూర్తయ్యాయి. వాటివల్లే రైతులకు రెండు పంటలకు నీళ్లు లభించాయి. ఇది ఆయన ముందే వీడియోలో ఒప్పుకున్న విషయం. అలాంటి మహానేతను మోసం చేసి ఇప్పుడు అబద్ధాలు చెబుతుండటం సిగ్గుచేటు" అని రాజయ్య అన్నారు. "అభివృద్ధి కోసం పార్టీ మారాలి అంటే నీ బిడ్డ కూడా బీజేపీలోకి వెళ్లాలి కదా. నీకు ఒక న్యాయం నీ బిడ్డకు మరో న్యాయమా? నిన్న ఢిల్లీలో రేవంత్ రెడ్డి తెలంగాణలో ఫిరాయింపులు లేవని చెబుతారు. కానీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యేలను పార్టీలోకి చేర్చుకున్న విషయాన్ని ప్రజలే చూస్తున్నారు. ఇవన్నీ అబద్ధాలతో ప్రజలను గందరగోళానికి గురిచేయడమే" అని రాజయ్య విమర్శించారు. "కడియం శ్రీహరి బినామీ పేర్ల మీద కోట్లాది రూపాయల ఆస్తులు సంపాదించారు. ఆయన జీవితం మొత్తం ఒక మోసం లాంటిదే.. మోసం చేయకపోతే ఇన్ని ఆస్తులు ఎలా సంపాదించగలిగారు?" అని రాజయ్య ప్రశ్నించారు. "ఒక నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితి. అబద్ధాలతో ప్రజలను మోసం చేయడం ఆపాలి. దమ్ముంటే రాజీనామా చేసి ప్రజల్లోకి రా.. ప్రజలే నిర్ణయిస్తారు.. నువ్వు మంచోడివా, నేను మంచోడినా" అని డాక్టర్ రాజయ్య అన్నారు. సమావేశంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ అభియాన్ లో భాగంగా, శనివారం స్టేషన్ ఘన్పూర్ మండల సీహెచ్సీ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు సట్ల వెంకటరమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బూర్ల విష్ణుమూర్తి, బీజేవైఎం నాయకులు కొలనుపాక శరత్కుమార్, జిల్లా నాయకులు కందిమల్ల కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షులు సట్ల సురేష్ గౌడ్, జనగామ జిల్లా SC సెల్ అధ్యక్షుడు రడపాక ప్రదీప్, కర్ణాకర్ రాజ్, మెడికల్ ఆఫీసర్ దివ్య మోర్తాల, సీహెచ్సీ సూపరింటెండెంట్ సంధ్య పాల్గొన్నారు. నిర్వాహకులు రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపారు.






# బాలల సంరక్షణకు కలిసి పనిచేయాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్

**హనుమకొండ, మన చౌరాస్తా :** బాలల సంరక్షణ కొరకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్సింగ్ పిలుపు నిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతను విజయవంతంగా నిర్వర్తించడంతో సిబ్బంది అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్, ఇతర ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రిత్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడం కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ అందరి సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా 177 మంది చిన్నారులను చాకిరీ నుండి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్, కార్మిక శాఖ అధికారులు వినోద్ కుమార్, కుమారస్వామి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్స్ కల్పన, భాస్కర్, రవికుమార్, షేర్ ఎన్జీఓ అండ్ స్కోప్ ఎన్జీఓ కోఆర్డినేటర్లు శిరీష, మనోజ్ కుమార్, ముస్కాన్ 11 పోలీస్ డివిజన్ ఇంచార్జి ఎస్సై రాజన్ బాబు, రవి కుమార్, సతీష్, చాంద్ పాషా, రమేష్, సిద్దయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ సిబ్బంది ఎస్.ఐ సుధాకర్, ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ సముద్దీన్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రామారావు, హోమ్ గార్డ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

